

# క్రెడాయ్ నేషనల్ కమిటీలో తెలంగాణ వాసులు

- జాతీయ కమిటీలో తొలిసారిగా భారీ స్థాయిలో దక్కిన పదవులు
- నూతన కార్యవర్గ విస్తరణలో దక్షిణాదికి దక్కిన అరుదైన గౌరవం
- క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా గుమ్మి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీగా రాంచంద్రారెడ్డి
- క్రెడాయ్ నేషనల్ యూత్ విభాగంలోనూ పలువురు యువ బిల్డర్లు

..మిగతా 3 లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 27.04.2025 | 24 క్యారెట్లు 95,457.00 | కిలో వెండి 1,07,784.00 | 39 °C | సంపుటి:3 | సంచిక:176

www.vishalabharati.com


# మోదీ ప్రజలను మోసం చేస్తున్నారు



- పహల్గామ్ ఉగ్రదాడి భద్రతా వైఫల్యమే
- పాకిస్థాన్ పౌరులను తిరిగి పంపిస్తాం
- పాకిస్థాన్‌తో యుద్ధం అవసరం లేదు
- మనం కఠిన చర్యలు తీసుకోవాలి.
- భద్రతను కట్టుదిట్టం చేయాలి
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

..మిగతా 2 లో



# ఘనంగా ఓయూ 108వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- విద్య, పరిశోధనా రంగాల్లో ఓయూ మరిన్ని విజయాలు సాధించాలి
- ఆధునిక తెలంగాణ రూపకల్పనలో ఓయూ పాత్ర కీలకం
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు
- విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని యూజీసీ ప్రశ్నార్థకం చేస్తోంది
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

..మిగతా 2 లో

# గులాబీ పండుగకు సర్వం సిద్ధం

- 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు
- 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం
- 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక
- 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు
- 10 లక్షల వాటర్ బాటిళ్లు.. 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు
- వివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు
- పరిసరాల్లో 12 వైద్య శిబిరాలు
- 1,200 తాత్కాలిక మరుగు దొడ్లు
- పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లు



బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తి చేసుకొని 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న రజతోత్సవ సభకు సర్వం సిద్ధమైంది.చరిత్ర మరువని పోరుతో స్వరాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్.. మరోసారి తెలంగాణలో విప్లవ స్ఫూర్తిని రగిలించేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. బీఆర్ఎస్ మహాసభ లక్షలాదిగా జనం వస్తారని అంచనా వేస్తున్నారు. ఎల్కతుర్తి వేదికగా జరగనున్న ఈ మహాసభ కోసం బీఆర్ఎస్ ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు పార్టీ అధినేత ఆదేశాలతో ఉమ్మడి మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు జంక్షన్ గా ఉన్న ఎల్కతుర్తిని సభ నిర్వహణకు ఎంపిక చేసి, జన సమీకరణపై ఫోకస్ పెట్టారు.వేదికపై పార్టీ అధినేత కేసీఆర్ తోపాటు పార్టీ ముఖ్య నేతలు కూర్చునేలా ఏర్పాట్లు చేశారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** స్థానిక రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన వెయ్యి 213 ఎకరాల స్థలంలో తాత్కాలిక ఏర్పాట్లు పూర్తయినాయి. ఇందులో 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం ఏర్పాటు చేశారు. దాదాపు 500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో సభా వేదికను తీర్చిదిద్దారు. వేదిక పక్కన కళాకారుల ఆటపాట కోసం ప్రత్యేకంగా స్టేజ్ ఏర్పాటు చేశారు. ఈ సభకోసం రాష్ట్రం నలుమూలల నుంచి 50 వేల వాహనాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. ఇక ఎండల నేపథ్యంలో 10 లక్షల వాటర్ బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు

..మిగతా 2 లో

# కర్రెగుట్టల్లో బాంబుల వర్షం

## కేంద్రం ఆపరేషన్ కగార్‌తో యుద్ధం

- మావోయిస్టుల అగ్రనేతలే టార్గెట్‌గా భద్రతాబలగాల దాడులు
- కర్రెగుట్టల్లో గత 4 రోజులుగా పెద్ద ఎత్తున కూంబింగ్
- అధునాత ఆయుదాలు సాటిలైట్స్, డ్రోన్స్‌తో పోలీసుల యుద్ధం
- దండకారణ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే టెన్షన్
- శనివారం 38 మంది మావోలు మృతి.. ఒక జావాన్‌కు గాయాలు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఎదురుకాల్పుల్లో ఓ జావాన్‌కు గాయాలయ్యాయి. ప్రస్తుతం కర్రెగుట్టల్లో కాల్పులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది. కర్రెగుట్టలే టార్గెట్‌గా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. భద్రతాబలగాలు బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. దీంతో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అనే టెన్షన్ వాతావరణం నెలకొంది.మావోయిస్టు పార్టీ

..మిగతా 2 లో

## కర్రెగుట్టల్లో కాల్పులు నిలిపివేయండి..

- బలగాలను వెనక్కి రప్పించండి
- రాజ్య యుద్ధంలో ఆదివాసీ మహిళలు, పిల్లలు చనిపోతున్నారు
- ప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘించవద్దు
- మనుషుల ప్రాణాలకు విలువలేకుండా చేయడం అనాగరికం
- పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్

2 లో



# కాళేశ్వరం నాసిరకం ప్రాజెక్ట్

- రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారు
- కాళేశ్వరం మూడేళ్లలో నిర్మాణం,
- మూడేళ్లలో కూలిపోవడం 8వ వింత
- తమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు
- ఎన్డీఎస్ఏ రిపోర్టుతో బీఆర్ఎస్ బాగోతం బయటపడింది
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

..మిగతా 2 లో

# సీతమ్మసాగర్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- ఏడాదిన్నర కృషి ఫలించింది
- 8 లక్షల ఎకరాలకు ఉపయోగం.
- ఇది రాష్ట్ర ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్
- కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో

..మిగతా 2 లో

# పాతతరం అంతరించింది.. కొత్తతరం రావాలి

- గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి
- విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీ పనిగా మారింది
- దేశంలో మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు
- దేశ సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేశా
- యాత్ర సమయంలో వినడం నేర్చుకున్నా
- భారత్ సమ్మిట్ లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

..మిగతా 2 లో





# జైల్లో అఘోరికి ప్రత్యేక బ్యారక్

- ఖైదీ నెంబర్ 12121 కేటాయింపు
- భార్య వర్షిణితో ములాఖత్ చేయాలని డిమాండ్
- అఘోరీ ప్రవర్తనపై అధికారులు ప్రత్యేక నిఘా

6 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 27.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# ఘనంగా ఓయూ 108వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలభారతి, హైదరాబాద్:



ఉస్మానియా యూనివర్సిటీ 108వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, పరిశోధనా రంగాల్లో ఓయూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆధునిక తెలంగాణ రూపకల్పనలో ఓయూ పాత్ర కీలకమైనదన్నారు. సమకాలీన స్థితుగతులు, పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇప్పటికీ అత్యుత్తమ విద్యాబోధనలో ఓయూ తన స్థానాన్ని నిలువుకుంటోందని, కానీ ఇది సరిపోదని అభిప్రాయపడ్డారు. ఓయూతో తనకున్న అనుబంధాన్ని పూర్వ విద్యార్థిగా ఇక్కడ తిరిగిన రోజులను గుర్తు చేసుకున్నారు. గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఓయూ విద్యార్థులు సమగ్ర ప్రతిభకు పర్యాయపదంగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు కీలక భూమిక పోషించే అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తాను ఓయూ క్రికెట్ జట్టుతో పాటు బాస్కెట్ బాల్ జట్టులో సభ్యుడిగా ఆడిన రోజులను గుర్తు చేసుకున్నారు. అతి చిన్న వయసులో ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యానని చెప్పుకొచ్చారు. ఓయూకు రుణపడి ఉన్నానన్న ఆనంద్, ఏదైనా చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇందుకు అవసరమైన కార్యాచరణతో విశ్వవిద్యాలయ పాలకవర్గం ముందుకు రావాలని సూచించారు. ఓయూ దేశ స్థాయిలో రాణించేలా పాఠ్య ప్రణాళికల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. పోలీసు అధికారిగా రెండు వైపులా విశ్లేషణ చేసే అవకాశం తనకు ఉంటుందన్న ఆయన, ఓయూ ప్రతిష్టలో ఉపయోగపడే ప్రతి అవకాశాన్ని వదులుకోనని స్పష్టం చేశారు. తన తాత దూరదృష్టి పట్ల ఏడో నిజాం మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ మనవడు నవాబ్ మీర్ నజాఫ్ అలీఖాన్ భావోద్వేగానికి లోనయ్యాడు. నిజాం వారసుడిగా ఉస్మానియా విజయాలను చూసి గర్విస్తున్నానని అన్నారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. 1966లో ఏర్పాటైన కొఠారి కమీషన్ విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని చెప్పినప్పటికీ, నేటికీ ఈ కేటాయింపులు నాలుగు శాతానికి మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై అజమాయిషీ చేయటానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. యూజీసీ నామమాత్రపు నిధులను కేటాయిస్తూ, సర్క్యులర్ల పేరుతో విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తోందని వాపోయారు.ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య, విద్యార్థి వ్యహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్, కార్యక్రమ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కొండానాగేశ్వర్ రావు, ఇతర సీనియర్ అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోదీ ప్రజలను మోసం చేస్తున్నారు

విశాలభారతి,స్టేట్ బ్యూరో: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ప్రజలను మోసగిస్తున్నారు' అని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై భారతదేశం స్పందన ఎలా ఉండాలని విలేకరులు ప్రశ్నించగా, "యుద్ధం అవసరం లేదు. మేము పాకిస్థాన్‌తో యుద్ధానికి అనుకూలంగా లేము. మనం కఠిన చర్యలు తీసుకోవాలి. భద్రతను కట్టుదిట్టం చేయాలి. దేశంలో శాంతి నెలకొనాలి. ప్రజలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి. ఇందుకోసం కేంద్రం భద్రతా చర్యలు తీసుకోవాలి" అని సిద్ధరామయ్య అన్నారు. అక్కడితో ఆగకుండా, పహల్గామ్ ఉగ్రదాడి కేవలం భద్రతా వైఫల్యం వల్ల మాత్రమే జరిగిందని ఆయన పునరుద్ఘాటించారు.పాకిస్థాన్ పౌరులను దేశం నుంచి పంపించేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. దానిపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు, "మేము కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తాం. మేము పాక్ జాతీయులను తిరిగి పంపిస్తాం. దాని గురించి కేంద్రానికి కూడా తెలియజేస్తాం. ప్రస్తుతానికి కర్ణాటకలో నివసిస్తున్న పాకిస్థాన్ పౌరుల సంఖ్య గురించి మాకు సమాచారం లేదు" అని సిద్ధరామయ్య చెప్పారు. కర్ణాటకలో పాకిస్థానీ పౌరులు ఎక్కువగా ప్రధాన నగరాల్లో నివసిస్తున్నారు. అయితే మిగతా నగరాలతో పోల్చితే బెంగళూరులోనే పాక్ జాతీయులు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. 2025 ఏప్రిల్ 22 మధ్యాహ్నం వేళ కశ్మీర్‌లోని పహల్గామ్ పట్టణానికి సమీపంలోని ఒక పర్యాటక ప్రదేశంలో ఉగ్రవాదులు బీభత్సం సృష్టించారు.

# గులాబీ పండుగకు సర్వం సిద్ధం

తరువాయి భాగం

కలగకుండా 12 వందల తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

**ఎల్కతుర్తికి గులాబీశోభ**

తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న ఏర్పడిన గులాబీ పార్టీ 25 ఏండ్ల పండుగకు లక్షలాది మంది తరలిరానున్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే ఈ సభ చరిత్రలో నిలిచిపోతుంది. 14 ఏండ్ల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం, 2014 నుంచి పదేండ్లపాటు దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన బీఆర్‌ఎస్ సుపరిపాలన మేళవింపుగా ఈ రజతోత్సవ మహాసభ ఆసాంతం ఉండనున్నది. బీఆర్‌ఎస్‌కు చెందిన జెండాలు, ఫ్లెక్సీలు, భారీ కటౌట్లతో ఎల్కతుర్తి పూర్తిగా గులాబీశోభను సంతరించుకుంది. మహాసభ ప్రాంగణానికి వచ్చే అన్ని దారుల్లో కేసీఆర్, కేటీఆర్ ఫొటోలతో ఉన్న జెండాలతో ఆ ప్రాంతం మొత్తం గులాబీమయమైంది. ఎల్కతుర్తి ప్రధాన జంక్షన్‌లో పెట్టిన కేసీఆర్ భారీ కటౌట్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. వేదిక ముందు 25 వసంతాల బీఆర్‌ఎస్, కేసీఆర్, కేటీఆర్ కటౌట్లు ఏర్పాట్లు చేశారు.

**1,213 ఎకరాల్లో మహాసభ**

ఎల్కతుర్తిలోని 1,213 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం సిద్ధమైంది. 500 మంది కూర్చునే సామర్థ్యంతో వేదిక గులాబీ రంగులతో అద్భుతంగా తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆటపాట కోసం ప్రత్యేకంగా మరో వేదికను ఏర్పాటుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే దాదాపు 50 వేల వాహనాల కోసం 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీఐపీ వాహనాల కోసం సభావేదిక ఎడమ భాగం, వెనుక భాగంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. మహాసభ ప్రాంగణంలో వాహనాలు, ప్రజలు వచ్చేందుకు వీలుగా గ్రీన్, రెడ్ కార్పెట్లు ఏర్పాటుచేశారు. మహాసభకు ముందుగా వచ్చిన వారు కూర్చునేలా లక్షకుపైగా కుర్చీలను ఏర్పాటువేశారు. మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు వేసి బారికేడ్లు పెట్టారు. పగటిపూటను తలపించేలా వెలుగులు విరజిమ్మేలా లైట్లను అమర్చారు. లైట్లు, ఎల్ఈడీల కోసం 200 భారీ జనరేటర్లను ఏర్పాటుచేశారు. కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 20/50 సైజుతో కూడిన 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టంను చుట్టుపక్కల ఏర్పాటు చేశారు.

**2 వేల మంది వలంటీర్లు**

రజతోత్సవ బహిరంగ సభకు ఐదు చోట్లా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయగా, వాహనాల మళ్లింపు, ఇతర సేవల కోసం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2 వేల మందికి పైగా వలంటీర్లను అందుబాటులో ఉంచారు. ఈ మేరకు వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ ఇచ్చి వెహికిల్స్ మళ్లింపుతో పాటు జనాలకు అవసరమైన సేవలందించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే వారందరికీ ట్రైనింగ్ కూడా ఇచ్చినట్లు బీఆర్‌ఎస్ నేతలు చెబుతున్నారు.

**వైద్య సేవల కోసం బృందాలు**

సభకు 10 లక్షల మంది వరకు వస్తారని పార్టీ అంచనా వేస్తుండగా, ఎండల నేపథ్యంలో అక్కడ వందకు పైగా వైద్య బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. అంతేగాకుండా ఎమర్జెన్సీ సేవల కోసం 15 అంబులెన్సులు, 10 లక్షల వాటర్ బాటిల్స్, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో పెడుతున్నారు. అంతేగాకుండా ఎక్కడికక్కడ తాత్కాలిక టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేశారు.

**జన సమీకరణపై ఫోకస్**

రజతోత్సవ సభ నిర్వహణకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, పార్టీ నేతలు జన సమీకరణపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే జిల్లాలు, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్చార్జులను నియమించి, కార్యకర్తలతో సమావేశాలు కూడా నిర్వహించారు. ఇప్పటికే దూర ప్రాంతాల నుంచి ప్రభ బండ్లతో పాటు పాదయాత్రలతో పార్టీ కార్యకర్తలు ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరారు. నేటి సాయంత్రం వరకు సభ ప్రారంభం కానుండగా, సాయంత్రం 4 గంటలలోగా కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని పార్టీ నేతలు సూచిస్తున్నారు.

# సీతమ్మసాగర్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

తరువాయి భాగం

68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొటెక్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు.తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు.ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కర్రెగుట్టల్లో కాల్పులు నిలిపివేయండి..

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దులో కొనసాగుతున్న ఆపరేషన్ కర్రెగుట్టలను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వెంటనే భద్రతా బలగాలు వెనక్కి వచ్చేయాలని, శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ సిద్ధంగా ఉందని వారు చెబుతున్నారు. ఈ క్రమంలో శనివారం కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరుగగా.. 38 మంది మావోయిస్టుల మృతిచెందారు. దీనిపై పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కర్రెగుట్టల్లో కాల్పుల విరమణ చేయాలని.. బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఇది మావోయిస్టులకు కేంద్ర ప్రభుత్వానికి పోరాటమని చెబుతున్నారు కానీ ఇందులో ఆదివాసీలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ యుద్ధంలో ఆదివాసీ మహిళలు, పిల్లలు చనిపోతున్నారని తెలిపారు. పీసా చట్టం ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘించవద్దని కోరారు. శాంతి అంటే శ్మశానశాంతి కాదని.. సజీవశాంతి కోరుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రక్తపాతం లేకుండా సామాజిక మార్పులు రావాలని అంబేద్కర్ కోరుకున్నారని గుర్తుచేశారు. యుద్ధం, హింసలేకుండా సమస్య పరిష్కరించాలన్నారు. మనుషుల ప్రాణాలకు విలువలేకుండా చేయడం అనాగరికమని అన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమంటున్నారని.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. నెలరోజులు కాల్పుల విరమణ చేయాలని.. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు.

**శాంతిని నెలకొల్పండి: తిరుపతయ్య**

ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న మారణహోమంలో కేవలం మావోయిస్టులే లేరు ఆదివాసీలు కూడా ఉన్నారని మానవహక్కు ఫోరం నేత తిరుపతయ్య అన్నారు. మావోయిస్టుల సమస్యను రక్తపు చుక్క లేకుండా పరిష్కరించాలన్నారు. మిల్ట్రీ ఆపరేషన్ కాకుండా... రాజకీయంగా సమస్యను పరిష్కరించాలని.. ప్రభుత్వం శాంతిని నెలకొల్పాలని వినతి చేశారు.

# కాళేశ్వరం నాసిరకం ప్రాజెక్ట్

- రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారు
- కాళేశ్వరం మూడేళ్లలో నిర్మాణం,
- మూడేళ్లలో కూలిపోవడం 8వ వింత
- తమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు
- ఎన్డీఎస్ఏ రిపోర్టుతో బీఆర్ఎస్ బాగోతం బయటపడింది
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్,విశాలభారతి:

ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వేషన్ సెంటర్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని అన్నారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారని ఆరోపించారు. తెలివి ఉన్న ఎవరైనా కాళేశ్వరం చేపడతారా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.



# పిఎసిఎస్ ధాన్యపు కొనుగోలులో నిర్లక్ష్యం వీడాలి

- రైతుల ఆధ్వర్యంలో ధర్నా
- ధాన్యపు కొనుగోలు వేగవంతం చేస్తాం తహసిల్దార్ హామీ

విశాలభారతి, నూతనకల్ :

మండల పరిధిలోని చిల్పకుంట్లలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్ర సిబ్బంది నిర్లక్ష్యం వీడి కొనుగోలు వేగవంతం చేయాలని ఆ గ్రామానికి చెందిన రైతులు శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే సుమారు నెలరోజులు కావస్తున్న నత్తనడకన కొనుగోలు చేయడంతో ధాన్యం పోసుకోవడానికి చోటు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రానికి సకాలంలో లారీలను సప్లై చేయించి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధర్నా జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు ధర్నా జరిగే ప్రదేశానికి చేరుకొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .వెంటనే పిఎసిఎస్ సిబ్బందితో ఫోన్లో మాట్లాడి కొనుగోలు వేగం చేయాలని సూచించారు. లారీల కొరత ఉంటే కాంట్రాక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు . సమస్య పరిష్కరించి కొనుగోలును వేగవంతం చేస్తానని ఎటువంటి సమస్యలు ఉన్న రైతులు నేరుగా తమకు తెలియజేయాలని సూచించడంతో ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల గ్రామ రైతుల మందడి భూపాల్ రెడ్డి, గడ్డం శ్రీను బొజ్జ శ్రీను గడ్డం యాదగిరి మున్న మల్లయ్య సోమయ్య తొట్ల హరీష్ పాల్గొన్నారు

# కర్రెగుట్టల్లో బాంబుల వర్షం

తరువాయి భాగం

నిర్మూలనే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌తో తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దు అంతా వార్‌జోన్‌గా మారింది. మావోయిస్టుల అగ్రనేతలే టార్గెట్‌గా సాగుతున్న ఆపరేషన్ కర్రెగుట్టల్లో గత నాలుగు రోజులుగా పెద్ద ఎత్తున కూంబింగ్ కొనసాగుతోంది. దీనిలో భాగంగా పెద్ద ఎత్తున మావోయిస్టులు హతమయ్యే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఇక మావోయిస్టులకు పెట్టని కోటలాగా కర్రెగుట్టలు ప్రాంతం ఉంది. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. కర్రెగుట్టల్లో మావోయిస్టు సుప్రీం కమాండర్ హిడ్మాతో పాటు వేలాది మంది మావోయిస్టులు ఉన్నట్లు భద్రతాబలగాలు గుర్తించాయి. వారి లక్ష్యంగానే కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ములుగు జిల్లా సరిహద్దు నుంచి ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా వరకు అలాగే మహారాష్ట్రలో గడ్చిరోలి ప్రాంతంలో ఉన్న నదుల నుంచి మావోయిస్టులు తప్పించుకోకుండా మూడు వైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. దాదాపు కొద్ది రోజులుగా కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. అధునాత ఆయుదాలతో సాటిలైట్స్, డ్రోన్‌ను ఉపయోగిస్తూ మావోయిస్టులపై పై నుంచి బాంబుల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భీకరమైన కాల్పుల్లో ఇప్పటి వరకు 38 మంది మావోయిస్టుల చనిపోయినట్లు తెలుస్తోంది కాగా.. ఇప్పటి వరకు కర్రెగుట్టల్లో జరుగుతున్న భీకరకాల్పులపై ప్రజాస్వామ్య వాదులు, పౌరహక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కర్రెగుట్టల నుంచి భద్రతాబలగాలు వెనక్కి తగ్గాలని చెబుతున్నారు. అయినప్పటికీ ఆపరేషన్ కగార్ మాత్రం కొనసాగుతోంది. దేశం నడిబొడ్డున రాజ్యమే పౌరులపై యుద్ధం చేస్తోందని పౌరహక్కుల సంఘాలు పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా శాంతి చర్చలు జరపాలంటూ భారత్ బచావో పేరుతో ఓ లేఖను కూడా విడుదల చేశారు. అలాగే మావోయిస్టుల కేంద్ర కమిటీ కూడా పలుమార్లు లేఖలు విడుదల చేసి వినతి చేసింది. చర్చలకు తాము సిద్ధమంటూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నుంచి కిందిస్థాయి దళాల వరకు వినతి చేసినా అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ స్పందించని పరిస్థితి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు బాటలు వేయాలని తెలంగాణ పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ..కొత్తతరం రావాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందని తెలిపారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని రాహుల్ సూచించారు. దేశ సమస్యలు తెలుసుకునేందుకు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. పాదయాత్ర మొదలుపెట్టక ముందు ఆలోచించాను.. మొదలుపెట్టాక వెనకడుగు వేయలేదని వివరించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాదయాత్ర మొదలు పెట్టాక చాలా మంది నాతో కలిసి నడవటం మొదలుపెట్టారన్నారు. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని, ఇప్పుడు వారి సమస్యలు వినటంలో నాయకులు విఫలమయ్యారని రాహుల్ గాంధీ వివరించారు. నిన్ననే భారత్ సమ్మిట్‌లో పాల్గొనాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. పాతతరం నాయకత్వం అంతరించిపోయిందని, రాజకీయాల్లోకి కొత్త తరం రావాలని పిలుపునిచ్చారు. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలని రాహుల్ గాంధీ తెలిపారు.

# క్రెడాయ్ నేషనల్ కమిటీలో తెలంగాణ వాసులు



## జాతీయ కమిటీలో తొలిసారిగా భారీ స్థాయిలో దక్కిన పదవులు

## నూతన కార్యవర్గ విస్తరణలో దక్షిణాదికి దక్కిన అరుదైన గౌరవం

## క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా గుమ్మి రాంరెడ్డి, జనరల్ సెక్రటరీగా రాంచంద్రారెడ్డి


## క్రెడాయ్ నేషనల్ యూత్ విభాగంలోనూ పలువురు యువ బిల్డర్లు

**రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కేంద్రాలుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల నుంచి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం తెలంగాణకే దక్కింది. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాతినిధ్యం వహించే అత్యంత విశ్వసనీయ సంస్థలలో ఒకటైన కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(క్రెడాయ్)కి సారథ్యం వహించే అవకాశం ఈసారి తెలంగాణకు వరించగా, తెలంగాణకు చెందిన ప్రముఖ బిల్డర్లకు కీలకమైన పదవులు దక్కడంతో వీరి ప్రాతినిధ్యంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఖ్యాతి మరింత పెరగనుంది. నిర్మాణ రంగంలో సుదీర్ఘ అనుభవం, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవసరమైన విధానపరమైన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి, దశాబ్దాల కాలంగా ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రంలోనూ క్రెడాయ్ శాఖకు ప్రాతినిధ్యం వహించి సేవలు అందించిన ఏఆర్కే నిర్మాణ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గుమ్మి రాంరెడ్డి ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా, ఆర్వీ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకులు చెరుకు రాంచంద్రారెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వీరితోపాటు క్రెడాయ్ యూత్ వింగ్‌లోనూ పలు కీలక పదవులు క్రెడాయ్ తెలంగాణ యువజన విభాగంలో చురుకైన పాత్రను పోషిస్తున్న పలువురు యువ బిల్డర్లు నిలవడం నిర్మాణ రంగానికి చేయూతనిచ్చేలా వరించాయి.**

CREDAI
Confederation of Real Estate Developers' Associations of India






**విశాలభారతి, హైదరాబాద్ :**

జాతీయ స్థాయిలో రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలసీ విధానాలను సమన్వయం చేయడంలో క్రెడాయ్ ఇండియా కీలక పాత్రను పోషిస్తున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వీరి ఎన్నిక ఇప్పుడు కీలకంగా మారినట్లుగా రియల్ ఎస్టేట్ వర్గాలు భావిస్తున్నాయి.

**తెలంగాణ నుంచి తొలిసారిగా....**

ఉమ్మడి రాష్ట్రంలో గతంలో క్రెడాయ్ నేషనల్ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన వారిలో సీ శేఖర్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. ఆ తర్వాత గడిచిన దశాబ్ధ కాలంగా నేషనల్ కమిటీలో సభ్యులుగా ఉన్నా.... కీలక బాధ్యతలను అధిరోహించే అవకాశం రాలేదు. కానీ తెలంగాణ ఏర్పాటైన పదేళ్ల తర్వాత ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా సేవలు అందించే అవకాశం మాత్రం సివిల్ ఇంజనీర్ అయినా ప్రముఖ నిర్మాణ సంస్థ ఏఆర్‌కే గ్రూప్ సీఎండీ గుమ్మి రాంరెడ్డికి దక్కింది. నిర్మాణ రంగంలో మూడున్నర దశాబ్ధాల రాంరెడ్డి సొంతం. అయితే జాతీయ స్థాయిలో బిల్డర్లను ఏకతాటిపైకి తీసుకురావడంలో ముఖ్యభూమిక పోషించి, క్రెడాయ్ నేషనల్ కమిటీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన సీ శేఖర్ రెడ్డి తర్వాత తెలంగాణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో కార్యవర్గానికి సారథ్యం వహించే అవకాశమే మాత్రం రాంరెడ్డిని మాత్రమే వరించింది. రెండేళ్లు ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా, మరో రెండేళ్లు నేషనల్ ప్రెసిడెంట్‌గా క్రెడాయ్ జాతీయ కమిటీలో ఆయన కొనసాగనున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన రాంరెడ్డి హైదరాబాద్ కేంద్రంగా 36ఏళ్ల కిందట రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టారు. సాధారణ సివిల్ ఇంజనీర్ స్థాయి నుంచి వచ్చిన ఆయన ఆనతి కాలంలోనే అత్యున్నతమైన నిర్మాణాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2008లో క్రెడాయ్ హైదరాబాద్ సభ్యునిగా ప్రస్థానం మొదలుపెట్టిన రాంరెడ్డి... నిర్మాణ రంగాన్ని మరింత పారదర్శకంగా తీర్చిదిద్దే సంకల్పంతో ఆయన చూపిన చొరవ జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. 2009లో క్రెడాయ్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2011లో జనరల్ సెక్రటరీగా నిలిచిన నిర్మాణ రంగ అభివృద్ధిలో తనవంతు పాత్రను పోషించారు. ఉమ్మడి రాష్ట్రంలో సెక్రటరీగా ఏడాదిన్నర కొనసాగిన తర్వాత తెలంగాణ రాష్ట్ర తొలి అధ్యక్షుడి పగ్గాలు చేజిక్కించుకున్నారు. 2015లో ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తర్వాత కొత్తగా ఏర్పాటైన రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకురావాల్సిన సంస్కరణల రూపకల్పనలో కీలక పాత్రను పోషించారు. రియాల్టీ రంగంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిచేందుకు అవసరమైన విధానపరమైన అంశాలలో కీలకంగా వ్యవహారించిన రాంరెడ్డి...నాలుగేళ్ల తర్వాత క్రెడాయ్ తెలంగాణ చైర్మన్‌గా నిలిచారు. ఈ ప్రస్థానంలో మూడు సార్లు న్యాట్‌కాన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యునిగా, క్రెడాయ్ విస్తరణ కమిటీలో సౌతిండియా వైస్ చైర్మన్‌గా పనిచేసి క్రెడాయ్ విస్తరణలో కీలకపాత్రను పోషించారు. దక్షిణాది రాష్ట్రాల జోనల్ సెక్రటరీగా నిలిచిన ఆయన 2021లో క్రెడాయ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2023లో జాతీయ కార్యదర్శిగా పనిచేసి, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి కృషి చేసిన ఆయన 2025లో గుజరాత్ వేదికగా జరిగిన క్రెడాయ్ నేషనల్ కమిటీ సమావేశాల్లో ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా నిలిచారు. నిర్మాణ రంగాన్ని వ్యవస్థీకృత వ్యవస్థగా తీర్చిదిద్దడంలో ఆయన అందించిన సేవలే జాతీయ స్థాయిలో రాంరెడ్డికి గుర్తింపు తెచ్చిపెట్టడంతోపాటు జాతీయ స్థాయిలో అత్యుత్తమ పదవులలో కీలక బాధ్యతలను నిర్వర్తించే అవకాశం వచ్చింది. కాగా ఆయన ఎన్నిక యావత్ తెలంగాణతోపాటు, జాతీయ స్థాయిలో నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్లకు పరిష్కరించే మార్గదర్శకుడిగా మారనున్నారు. ఆయన ఎంపికపై ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని పలువురు నిర్మాణదారులు, నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

**దక్షిణాదిలో రియల్ బలోపేతం...**

రియల్ ఎస్టేట్ రంగంలో దక్షిణాది రాష్ట్రాల్లోని పలు మెట్రో నగరాలు జాతీయ స్థాయిలో పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్ నగరాలలో నిర్మాణ రంగంలో ఊహించని స్థాయిలో ఎదిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నిర్మాణ రంగంలో స్తబ్ధత నెలకొని ఉన్నా... దక్షిణాది రాష్ట్రాల్లో క్రయవిక్రయాలు ఏమాత్రం తగ్గలేవు. ఇక ఇన్వెంటరీ, కొత్త ప్రాజెక్టుల ఆవిష్కరణలో ఉత్తరాది రాష్ట్రాలు ఆచితూచి అడుగులు వేస్తుంటే... కరోనా సమయంలోనే రాకెట్ వేగంతో హైదరాబాద్‌తోపాటు దక్షిణాదిలోని పలు మెట్రో నగరాలలో క్రయవిక్రయాలు జరిగాయ. అదే ఉత్సాహంతో గడిచిన ఐదారేళ్లుగా దక్షిణాది నగరాలు నిర్మాణ రంగానికి ప్రధాన కేంద్రాలుగా నిలుస్తున్నారు. అదే స్ఫూర్తితో నిర్మాణ రంగానికి ప్రాతినిధ్యం వహించే క్రెడాయ్ సంస్థను నడిపించే అవకాశం దక్షిణాది రాష్ట్రాలకు వారికి దక్కింది. ఈ జాబితాలో తెలంగాణ వాసులకు రెండు కీలక పదవులు దక్కితే... యువజన విభాగంలోనూ తెలంగాణ యువ బిల్డర్లు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఆ జాబితాలో క్రెడాయ్ ఎన్‌సీఎల్‌టీ కమిటీ కో కన్వీనర్‌గా క్రాంతి కిరణ్ రెడ్డి, అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ కో కన్వీనర్‌గా ముసునూరు శ్రీరాం, యువజన విభాగం జాతీయ సెక్రటరీగా పునుగోటి జాయ్‌దీప్, సౌత్ జోనల్ కో ఆర్డినేటర్‌గా సీ సంకీర్త్ రెడ్డి నిలిచారు. క్రెడాయ్ నూతన కమిటీలో తెలంగాణ ప్రాతినిధ్యం పెరగడంతో... దక్షిణాది రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీరి ఎన్నికపై క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలక్ట్ జైదీప్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్మోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. క్రెడాయ్ నేషనల్ కమిటీ నూతన ప్రెసిడెంట్ శేఖర్ జీ పటేల్ సారథ్యంలో నిర్మాణ రంగంపై సమగ్రమైన అవగాహన, వృత్తిపరమైన నైపుణ్యాలను కలిగిన వ్యక్తులతో నూతన కమిటీ కొలువు దీరిందన్నారు. వీరి ఎంపికతో దేశవ్యాప్తంగా నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్లను అధిగమించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రాం వెంటే రాంచంద్రారెడ్డి...**

సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి నిర్మాణ రంగంలో అడుగు పెట్టిన వారిలో చెరుకు రాంచంద్రారెడ్డి ఒకరు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆయన సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత పలు నిర్మాణాల్లో స్ట్రక్చరల్ అడ్వైజరీగా కీలకబాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 1995లో ఆర్వీ నిర్మాణ్ అనే సంస్థ భాగస్వామ్యంలో నెలకొల్పారు. నిర్మాణ రంగంలో 30 ఏళ్ల అనుభవం కలిగిన ఆయన ఇప్పటివరకు 50కిపైగా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను దిగ్విజయంగా పూర్తి చేశారు. దాదాపు 8.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలను చేపట్టిన రాంచంద్రారెడ్డి 2008లో క్రెడాయ్ హైదరాబాద్ సభ్యునిగా చేరారు. అక్కడి నుంచి ప్రస్తుతం జాతీయ ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా ఎన్నికైన గుమ్మి రాంరెడ్డి(రామ్) వెంటే కొనసాగుతూనే ఉంది. క్రెడాయ్ హైదరాబాద్ సభ్యునిగా 2009లో చేరి, 2011లో కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత జాయింట్ సెక్రటరీగా వ్యవహారించారు. అనంతరం క్రెడాయ్ తెలంగాణ కమిటీకి రెండు పర్యాయాలు జనరల్ సెక్రటరీగా సేవలు అందించిన తర్వాత అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత క్రెడాయ్ తెలంగాణ చైర్మన్ నుంచి జాతీయ స్థాయిలో కార్యవర్గ సభ్యునిగా నిలిచారు. గడిచిన 15ఏళ్లుగా క్రెడాయ్ లో పలు కమిటీలలో కీలక బాధ్యతలు నిర్వహించగా, తాజా కార్యవర్గ ఎన్నికలలో జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.






# కార్పొరేట్ కంపెనీలకు మార్గదర్శి... శాంతాశ్రీరాం

**సాధారణ ఉద్యోగులను సమర్ధవంతులుగా తీర్చిదిద్దిన వైనం**
**లాభనష్టాలు బేరీజు వేసుకునే నయా కార్పొరేట్ కంపెనీలకు ఆదర్శం**
**ఉద్యోగుల సంక్షేమమే కంపెనీ విజయానికి నాందిగా భావిస్తున్న నిర్మాణ సంస్థ శాంతాశ్రీరాం**

**విశాలభారతి, హైదరాబాద్ :** కార్పొరేట్ యుగంలో ఉద్యోగ భద్రతనే కరువైన ఈ రోజుల్లో... నగరానికి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ సంస్థ తమ ఉద్యోగులను కంటికి రెప్పలా చూసుకుంటుంది. ఉద్యోగులు అంటే తమ సంస్థలో పనిచేసేవారు అన్నట్లుగా కాకుండా తమలాగే పరితపించేవారేనని అంచెంచలమైన విశ్వాసంతో అక్కున చేర్చుకుంది. అలా ఉద్యోగులపై ఆ సంస్థ పెట్టుకున్న నమ్మకమే... వారంతా ఉద్యోగాన్ని భారంగా చూడకుండా బాధ్యతగా నిర్వర్తించేలా ప్రోత్సహించింది. కంపెనీ ప్రారంభించిన తొలినాళ్లలో సాధారణ ఉద్యోగులుగా అడుగుపెట్టిన వారే... ఇప్పుడు కంపెనీలో అంచెలంచెలుగా ఎదుగుతూ కంపెనీ విజయాల్లో పాలు పంచుకుంటున్నారు. అలా ఒకరో ఇద్దరు అనుకుంటే పొరపాటే. కంపెనీ ప్రారంభమైన వారిలో సగానికి పైగా అదే తరహాలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న వారే ఉన్నారంటే ఉద్యోగుల గొప్పతనం అనడం కంటే కంపెనీపై వారికి ఉన్న విశ్వాసమేనని చెప్పాలి. ఒకే చోట రెండూ, మూడేళ్లకు మించి పనిచేయని ఈ రోజుల్లోనూ దశాబ్ధాల కాలంగా ఒకే కంపెనీతో కలిసి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకున్నరు. ఉద్యోగ భద్రత కల్పిస్తూనే, అవసరాలను గుర్తించి ఉద్యోగులను వెన్నుతట్టి ప్రోత్సహించే ఆ కంపెనీ విధానాలే... వారికి నమ్మకమైన మానవ వనరులను కలిగి ఉండేలా చేసింది. హైదరాబాద్ నిర్మాణ రంగంలో 30ఏళ్ల అనుభవం కలిగిన శాంతా శ్రీరాం సంస్థ ఎన్నో విజయాలు సొంతం చేసుకున్నా... సాధారణ ఉద్యోగులను కూడా అత్యంత శక్తివంతులుగా తీర్చిదిద్ధి సమర్ధవంతులను ఎప్పటికీ వదులుకోవద్దనే కార్పొరేట్ సూత్రాన్ని బోధిస్తుంది. నేటీ పోటీ ప్రపంచంలో తమ అవసరాలకు ఉద్యోగం పేరిట శ్రమజీవులుగా మార్చుతున్నాయే తప్పా... ఉద్యోగుల బాగోగులను పట్టించుకోని ఎన్నో కంపెనీలు ఎంతో మందికి తారసపడుతూనే ఉంటాయి. వీటన్నింటికి భిన్నంగా, ఉద్యోగుల సంక్షేమే తమ ఎదుగుదలకు పునాది, వారు చూపుతున్న నమ్మకమే కంపెనీ విజయ సోపానాలుగా భావించి సుదీర్ఘకాలంగా తమతో నడిపిస్తూనే ఉంది. అలా గడిచిన మూడు దశాబ్ధాల శాంతాశ్రీరాం నిర్మాణ సంస్థతో కలిసి పనిచేసేలా ఎంతో మందిని నడిపించి ఆదర్శవంతంగా నిలుస్తోంది. గడిచిన రెండున్నర దశాబ్ధాల కాలంగా ఒకే కంపెనీతో పనిచేస్తూ, కంపెనీ ఎదుగుదల తమ పురోగతికి నాందిలా భావించి మానవవాదంతో పని కల్పిస్తున్నా శాంతాశ్రీరాం ఉద్యోగులు చెబుతున్న మాటలే నేటితరం యాజమాన్యాలకు మేలికొలుపులా నిలుస్తున్నాయి.

## 23 ఏళ్ల కిందటే సాధారణ మార్కెటింగ్ ఏజెంటుని



హైదరాబాద్ నిర్మాణ రంగంలో 1995లో అడుగుపెట్టిన శాంతాశ్రీరాంలో సాధారణ మార్కెటింగ్ ఏజెంట్ స్థాయిలో 2002లో చేరాను. అప్పటికి నా జీతం నాలుగు అంకెలే. కానీ కంపెనీతో మొదలైన ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా... ఏనాడు యాజమాన్యం ఉద్యోగులను శ్రమజీవులుగా చూడలేదు. తమలాగే కింది నుంచి వచ్చిన నర్సయ్య, లింగయ్య సార్లు ఇద్దరూ కూడా తమలాగే పనిచేస్తూ, స్వేచ్ఛాయుత పని వాతావరణం కల్పించారే తప్పా... తాము కంపెనీ యజమానులమనే భావన కలిగించలేదు. అలా అందరితో కలిసి పనిచేస్తూ తనలాంటి వారిని ఎంతో మందిని కంపెనీ ఎదుగులలో భాగస్వామ్యులను చేశారు. అలా వారితో పనిచేస్తున్న రెండు దశాబ్ధాల కాలంలో ఏనాడు వెనక్కి తిరిగి చూసుకోవాలనే ఆలోచన, అవసరం రాలేదంటే తమపై కంపెనీ చూపిన విశ్వాసం, నమ్మకమేనని చెప్పాలి. ఇన్ని సంవత్సరాలలో తామొక సాధారణ ఉద్యోగులమేననే భావన కలగలేదంటే మేనేజ్‌మెంట్ చూపే ప్రేమాభిమానాలే తమకు కన్నతండ్రిలా అడుగులు వేయించాయి. ఉద్యోగంతోపాటు సముచిత గౌరవంతో తమలాగే ఎదిగే అవకాశాలను కల్పించి ఇవాళ కంపెనీ మార్కెటింగ్ బాధ్యతలను కట్టబెట్టిందంటే శాంతాశ్రీరాం యాజమాన్యానికి ఉన్న విశాలమైన మనసుతోనే సాధ్యం.

- సత్యం దినేష్ కుమార్. మార్కెటింగ్ హెడ్.

## కంపెనీ ఇచ్చిన అవకాశమే నా జీవితానికి మలుపు



ఎన్ఆర్ఐ వద్ద ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్న నాకు... అప్పుడున్న ఆర్థిక ఇబ్బందులు ఉన్నత విద్యాభ్యాసానికి దూరం చేశాయి. కానీ శాంతా శ్రీరాం యాజమాన్యం అక్కున చేర్చుకుని సరికొత్త జీవితాన్నిచ్చింది. 2000లో సాధారణ మార్కెటింగ్ సిబ్బందిగా నియమించి, నాపై కంపెనీ చూపిన నమ్మకాన్ని ఏనాడూ వమ్ము చేయకుండా పనిచేయాలనే స్ఫూర్తి నింపింది. అలా మార్కెటింగ్ టీంలో చేరిన తొలి రోజునే ఫ్లాట్ విక్రయించడంలో నేను చూపిన నైపుణ్యాన్ని గుర్తించిన కంపెనీ డైరెక్టర్లు లింగయ్య, నర్సయ్య సార్లు ఇద్దరూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తూనే ఉన్నారు. రెండు వేల జీతంతో శాంతాశ్రీరాంలో మొదలైన నా ప్రయాణం... ఇప్పటికీ ఉద్యోగులం కంటే శాంతాశ్రీరాం కుటుంబంలో సభ్యులమనే భావనతో పనిచేయగలుగుతున్నామంటే తమపై యాజమాన్యానికి ఉన్న నమ్మకమేనని చెప్పాలి. ఆనాడు మార్కెటింగ్ శాఖలో అవకాశం ఇచ్చి ప్రోత్సహించడంతోనే ఇవాళ కంపెనీలో కీలక బాధ్యతలను నిర్వర్తించగలిగే స్థాయికి ఎదిగాను.

- పున్న మల్లేష్, జీఎం లీగల్ అండ్ లైజనింగ్

## 13ఏళ్లలో ఏనాడు ఉద్యోగిననే భావనే కలుగలేదు



2013లో అకౌంటింగ్ విభాగంలో చేరాను. అప్పటి నుంచి ఇప్పటివరకు దశాబ్ధ కాలంగా ఏనాడు తానొక ఉద్యోగిననే భావన రాకుండా తమకు బాధ్యతలు అప్పగించింది. శాంతాశ్రీరాం యాజమాన్యం తమపై పెట్టుకున్న నమ్మకమే 13ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో శాంతాశ్రీరాంలో తొలగించినది లేదు. కంపెనీ అంటే కేవలం ఉద్యోగం, బోనస్, ప్రోత్సాహకాలకు పరిమితం కాకుండా సాధారణ ఉద్యోగి అవసరాలను కూడా గుర్తించి, తోచిన విధంగా సాయం చేసే అరుదైన కంపెనీలలో శాంతాశ్రీరాం కూడా ఉంటుంది. కార్పొరేట్ కల్చర్ విస్తరించిన ఈ రోజుల్లో ఇలాంటి కంపెనీలో ఇంకో ఆలోచనే లేకుండా పనిచేస్తున్నామంటే... ఇక్కడ ఉద్యోగులకు కంపెనీ యాజమాన్యం ఇస్తున్న గౌరవమేనని చెప్పాలి. సాధారణ మధ్యతరగతి నేపథ్యం నుంచి వచ్చినవారు యాజమాన్యంలో ఉండటంతో.. ఒక ఉద్యోగి సాధక బాధకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండి... కంపెనీ అంటే లాభనష్టాల పేరిట లెక్కలు వేసుకోకుండా ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేసే అరుదైన కంపెనీలలో శాంతాశ్రీరాం ఒకటి.

సూర్య ప్రకాశ్, కంపెనీ సీఏ













## ఉగ్రదాడికి నిరసనగా సిపిఐ కొవ్వొత్తుల ర్యాలీ

**మేడిపల్లి, విశాలభారతి:**

మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండనకు నిరసనగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచ్చ కిషన్ మరియు జె లక్ష్మిలు మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మతం పేరిట మారణ హోమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని వారి ఆత్మలకు శాంతి కలగాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఉగ్రవాదం పిరికిపంద చర్యని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు కే ప్రమీల, సిహెచ్ మాధవి, బాపరాజు, భూతం అయిలయ్య, కనకయ్య, కొమరయ్య, ఇస్తారీ, మహేశ్వరి, బొందయ్య, జి నాగరాజు, నర్సమ్మ, లక్ష్మమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 800 మంది రోగులకు అన్నదానం



**హైదరాబాద్,విశాలభారతి:**

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్. సయ్యద్ మసీదుల్లా హుస్సేని ఆధ్వర్యంలో ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో నిరుపేద రోగులు, సుమారు 800 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా సభ్యులు ముఖీమ్ ఖురేషి, ఏ.పీ.ఆర్.ఓ. మొహమ్మద్ వహీద్, క్యాన్సర్ ఆస్పత్రి కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి

**నాచారం, విశాలభారతి:**

మల్లాపూర్ డివిజన్ పరిధిలో సుమారు రెండు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేసిన వివిధ కార్యక్రమ వివరాలు 1రూ 60 లక్షలతో బీట్ రోడ్డు రోడ్డు కార్పెటింగ్, బీరప్పగడ్డ నుండి మల్లాపూర్ ఇండస్ట్రీ, మనిక్ చంద్ వరకు.2, రూ 35 లక్షలతో, వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులు.3,రూ 30 లక్షలతో, బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు.4, రూ 45 లక్షలతో గుల్ మోహర్ గార్డెన్స్ G బ్లాక్ వద్ద బాక్స్ డ్రైన్ పెండింగ్ పనులు.5, రూ 45 లక్షలతో సింగం చెరువు తండా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు స్థానిక కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

- కుంట్లూరు రావినారాయణరెడ్డి కాలనీలో ఘటన
- నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు అంటుకున్న మంటలు
- భయంతో బయటకి పరుగులు తీసిన ప్రజలు
- గుడిసెల్లో భారీగా ఎగిసిపడుతున్న మంటలు
- సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చిన ఫైర్ సిబ్బంది





**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉన్నపలంగా మంటలు వ్యాపించి సుమారు 100 నుండి 120 గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. కొన్ని గుడిసెల్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటల తీవ్రత అధికంగా పెరిగాయి. మొదటగా ఒక గుడిసెలో మంటలు చెలరేగి అక్కడితో అన్ని గుడిసెలకు మంటలు వ్యాపించాయి. మండుతున్న గుడిసెల్లో సిలిండర్లు పేలడంతో అగ్నికి ఆద్యం పోసినట్లుగా అయింది. దీనికి తోడు గాలి తీవ్రత అధికంగా మంటలు వ్యాపిస్తూ సుమారు 100 నుండి 120 గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మంటల తీవ్రత అధికం కావడంతో స్థానిక హయత్ నగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది తోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పోలీసుల సహకారం తీసుకొని మంటలను మూడు నుండి నాలుగు గంటల సమయంలో అదుపులోకి తీసుకురావడం జరిగింది.

అబ్దుల్లాపూర్మెట్ మండల ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... రావి నారాయణ రెడ్డి కాలనీలో ఉన్న గుడిసెల్లో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను సమీక్షించడం జరిగిందని అన్నారు. ఇక్కడ సుమారు 5 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను వ్యాపించకుండా అదుపులోకి తీసుకొచ్చామని, కానీ ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు అని అన్నారు. ఘటనకు గల కారణాలు తెలియ రావాల్సి ఉందని అన్నారు.మంటలు చెలరేగడానికల కారణం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఈ ఘటన జరిగి ఉండవచ్చని ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా స్థానిక పోలీస్, ఫైర్ సిబ్బంది స్థానిక యువకుల సహాయంతో జాగ్రత్త పడడం జరిగిందని, మంటల్లో నిరుపేద కుటుంబాలు నివాసముంటున్న గుడిసెల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు, నిత్యవసర వస్తువుల తో పాటు దుస్తువులు వంట సామాగ్రి తదితర నిత్యవసర సరుకులను కోల్పోవడం జరిగిందని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు.

సిపిఐ సిపిఎం వామపక్ష రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ గుడిసెల్లో మంటలు చెల్లరేగడంపై తమకు అనుమానం వ్యక్తం అవుతుందని దీనికి గల కారణం ఈ భూమికి సంబంధించిన రైతు భూస్వాములుగా ఉన్న వారిపై ఈ ప్రమాదానికి గల కారణం వారే చేసి ఉంటారని బలమైన ఆరోపణ చేశారు, దీనిపై వెంటనే స్పందించి వారిని కఠినంగా శిక్షించాలని గత రెండు సంవత్సరాల నుండి గుడిసెల్లో ఉన్న నిరుపేదలకు కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆర్డిఓ ని, ఎమ్మార్వో ని, కలెక్టర్ ని ఇక్కడ ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్ని విధాలుగా కోరిన కానీ ఇక్కడ వసతులు ఏర్పాటు చేయడం లేదు, ఇకనైనా అధికారులు స్పందించి ఇక్కడ నివాసముంటున్న నిరుపేద ప్రజలకు వారికి కావలసిన కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మంటల్లో ఆహుతి అయిన గుడిసె వాసులకు ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం కింద వారికి సహాయక చర్యలు చేయాలని కోరారు.




## అక్రమనిర్మాణాలను కూల్చివేసిన జిహెచ్ఎంసి

- ఫుట్ పాత్ లు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- టౌన్ ప్లానింగ్ ఏసిపి శామ్ సన్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లో రోడ్డును ఆక్రమిస్తూ ఆక్రమంగా కట్టిన వ్యాపార సముదాయాలను శనివారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. రోడ్లను, ఫుట్ పాత్ లను ఇష్టానుసారంగా ఆక్రమించి కట్టిన షెడ్లను అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే దారిలో అక్రమంగా మడిగలు, షెడ్ లు వేయడంతో ప్రతిరోజు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. కుంట్లూరుకి వెళ్లే దారిలో ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను జెసిబి లో తొలగించారు. ఇదిలా ఉండగా మాకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఉన్నఫలంగా కూల్చివేతలు చేశారని వ్యాపారస్తులు అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఏసీపి శామ్ సన్ మాట్లాడుతూ ఫుట్ పాత్ లు, రోడ్లు ఆక్రమించిన వారికి ఒక వారం ముందే నోటీసులు ఇచ్చామని చెప్పారు. ఇకమీదట రోడ్డు, ఫుట్ పాత్ లు ఇష్టానుసారంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మండల కేంద్రంలో జై భాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా - రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి :**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో శనివారం రోజున జై భాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిశీలన ఇన్చార్జి రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలము చౌరస్తా నుండి Dr.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్. భాస్కర్ చారి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి,స్థానిక మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్, మాజీ సర్పంచ్ ఏళ్ల బాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ గౌస్ పాషా, భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కన్నుల పండుగ చిర్యాల్ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణం

**కీసర, విశాలభారతి:**

కన్నుల పండుగ చిర్యాల్ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి తీరు కళ్యాణం జరిగింది.స్వామి వారి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్. పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ మల్లరపు లక్ష్మి నారాయణ,పండితులు.స్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మహా మండపంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్ర పారం అందజేశారు.స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకొచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.చిర్యాల్ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ప్రముకులు రెవెన్యూ ప్రిన్సిపాల్ కార్యదర్శి నవీన్ మిట్టల్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర జంగయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,కేంద్ర మాజీ బీసీ కమిషనర్ సభ్యుడు ఆచార్య నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి ప్రాణం తీసిన మస్కిటో కాయిల్

- పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో విషాదం
- ఊపిరాడక బాలుడి మృతి బాలిక తీవ్ర అస్వస్థత



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని భువనేశ్వరి కాలనీ నందు దోమల బెడద నివారణ కోసం వెలిగించిన మస్కిటో కాయల్ ఓ బాలుడి ప్రాణం తీసింది, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భువనేశ్వర్ కాలనీకి చెందిన తండ్రి అబ్దుల్ ఖాదర్ జిలాని భార్య, నలుగురు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు, శనివారం రాత్రి సమయంలో దోమల నివారణకు మస్కిటో కాయలు వెలిగించారు, తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో మస్కిటో కాయిలు పరుపుపై పడడంతో పండుకొని గది మొత్తం పొగతో నిండిపోయింది ఈ ప్రమాదంలో పరుపుపై పడుకున్న బాలుడు అబ్దుల్ రెహమాన్ (4) ఊపిరాడక మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు, బాలిక అతిఫా (4) తీవ్రంగా గాయపడడంతో నిలోఫర్ దవఖానకు తరలించారు, తండ్రి అబ్దుల్ ఖాదర్ కు ఇద్దరు కూతుర్లు,ఇద్దరు కుమారులు మొత్తం నలుగురు పిల్లలు ఉన్నారని పెద్ద కుమారుడు అరహాన్, పెద్ద కూతురు ఆసియా హాల్లో పడుకున్నారని, జిలాని భార్య ఫౌజియా బేగం చిన్న కుమారుడు అబ్దుల్ రెహమాన్ చిన్న కూతురు అతిఫా నలుగురు బెడ్ రూమ్ లో పడుకున్నారని, సమాచారం తెలిసిన వెంటనే హయత్ నగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు

# సంస్కృత భాషను వ్యతిరేకించటం బాధాకరం

- త్వరలో తెలంగాణ సంస్కృత శంఖారావం
- సంస్కృత లెచ్చర్స్



**విశాలభారతి, ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ సంస్కృత విద్యార్థి సంఘం సంస్కృత భాష గురు శిష్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్స్ కళాశాల ఎదుట సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నటరాజ్ మాట్లాడుతూ సంస్కృత భాషను వ్యతిరేకిస్తున్నటువంటి తెలుగు ఉపాధ్యాయులకు తెలంగాణ సంస్కృత భాషను చదువుకోవడం వలన పిల్లలకు విద్యార్థులకు సమాజంలో ఎలా బ్రతకాలో పెద్దలతో మహిళలతో ఎలా ప్రవర్తించాలనేది సంస్కృత భాషా అధ్యయనం వలన మంచి విషయాలను చెప్పి సమాజంలో మంచి మార్గం వైపు నడిపిస్తున్నామని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో ఉర్దూ, అరబిక్, ఫ్రెండ్స్,ఇంగ్లీష్,తెలుగు,హిందీ ఈ భాషలు చదువుకోవడం వలన మీకు ఏ సమస్య లేనప్పుడు సంస్కృతం చదువుకోవడం వలన మీకు కలిగే బాధ ఎంటని ప్రశ్నించారు. తెలుగు భాషకు వ్యతిరేకం కాదు మేము చెప్పేది ఒకటేంటంటే ఏదైతే సెకండ్ లాంగ్వేజ్ గా హిందీ ఉర్దూ తెలుగు అరబిక్ ఫ్రెంచ్ భాషలు ఉన్నాయో సంస్కృతము కూడా ఉంటే బాగుంటది పేర్కొన్నారు తెలంగాణ సంస్కృత శంఖారావం పెట్టాలని నిర్ణయించడం జరిగిందని, సోమవారం ప్రకటించనున్నట్లు చెప్పారు. సంస్కృత ప్రేమికులందరూ ప్రతి ఒక్కరు కూడా కుటుంబ సభ్యులతో మరియు మీ విద్యార్థులను కూడా తీసుకువచ్చి ఈ శంఖారావాన్ని విజయవంతం పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమాలు సంస్కృత లెక్చర్ అసోసిషన్ అధ్యక్షులు డా. రాజేంద్రప్రసాద్, డా. అవినాష్, సంస్కృత స్టూడెంట్ అధ్యక్షలు నటరాజ్ .విశ్వంబర,విశ్వరూపచారి,సరస్వతి, అనిల్ ,విష్ణు , మహేష్,కళ్యాణి , లక్ష్మణ్ ,పావని, అరుణ , నరేష్ , సత్యం ,సాగర్, నరేష్ ,కృష్ణ, పరమేష్ , జక్కన్న నరేంద్ర, సౌమ్య, సురేష్, గణేష్సుమన్ , రంజిత్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
27.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జైల్లో అఘోరికి ప్రత్యేక బ్యారక్

విశాలభారతి,హైదరాబాద్, చంచల్‌గూడ జైల్లో అఘోరికి పోలీసులు ప్రత్యేక బ్యారక్ లో ఉంచారు. అఘోరికి ఖైదీ నెంబర్ 12121 కేటాయించారు. రెండు రోజులుగా నిద్రపోకుండా గట్టి గట్టిగా కేకలు పెడుతోంది. తన భార్య వర్షిణి తో ఎప్పుడు ములాఖత్ చేయిస్తారని జైలు అధికారులతో వాగ్వాదానికి దిగింది. అఘోరిపై నమోదైన కేసుకు సంబంధించి సుదీర్ఘంగా విచారించిన తర్వాత న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అఘోరిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా వర్షిణితో ములాఖత్ చేయలేమంటూ అధికారులు అఘోరికి తేల్చి చెప్పారు. కాగా వర్షిణి తల్లిదండ్రుల వద్దకు వెళ్లడానికి నిరాకరించడంతో ఆమెను భరోసా సెంటర్‌లో ఉంచారు. మరోవైపు శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటల తర్వాత అఘోరి బెయిల్ పిటిషన్ కోర్టులో విచారణకు వచ్చే అవకాశముంది. కాగా ఒక మహిళ వాద్ద పూజలు చేస్తానని చెప్పి అఘోరి రూ. 10 లక్షలు తీసుకుంది. మోసపోయినట్లు గ్రహించిన బాధిత మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. జైల్లో అఘోరీ ప్రవర్తనపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. చంచల్ గుడా జైల్‌ను గురువారం మహిళ కమిషన్ చైర్ పర్సన్ నెరేళ్ల శారదా సందర్శించారు. అక్కడ మహిళా ఖైదీలకు ఎలాంటి సదుపాయాలు ఉన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అఘోరీని ఉంచిన బ్యారక్‌ను కూడా నెరేళ్ల శారదా పరిశీలించారు.




## మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్.

సూర్యాపేట, విశాలభారతి:

మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ కార్మికులకి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్ష భవనంలో చామల అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 139వ మే డే వేడుకలని కార్మిక వర్గం ఘనంగా నిర్వహించాలని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్రం అధికారంలో ఉన్న ప్రభుత్వ చట్ట సవరణ ద్వారా నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులకు హక్కులు లేకుండా, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు సవరిస్తుండటాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, రిక్షా వర్కర్ యూనియన్ అధ్యక్షులు పెంద్ర కృష్ణ, టైలరింగ్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, పున్నం రమేష్ మల్లికార్జున్ రెడ్డి, రవి, టిప్పర్ యూనియన్ అధ్యక్షులు నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల,50వేల ఎల్ఓసి అందజేత

బాల్కొండ,విశాలభారతి:



బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ కూతురు మామిడి నివేదిత తీవ్రమైన అనారోగ్యంతో బాదపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ చేరారు. మెదడు కు రక్త సరఫరా కొరకు ఎస్టి ఎ, ఎంసిఎ బైపాస్ సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు.వైద్య సహాయం కొరకు వారి కుటుంబం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు.ఆయన ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.2,50,000 ఎల్ఓసిని మంజూరు చేయించారు.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.







## ఓర్వలేకనే ఫ్లెక్సీల తొలగింపు

- బీఆర్ఎస్ పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి
- యువనేత పృథ్వీరాజ్ అధ్వర్యంలో ఫ్లెక్సీల ఏర్పాటు
- తొలగించిన జిహెచ్ఎంసి డీఆర్ఎఫ్ సిబ్బంది

పటాన్ చెరు,విశాలభారతి

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభతో కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని, ఓర్వలేకనే బీఆర్ఎస్ ఫ్లెక్సీలను తొలగించారని ఆ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా పటాన్ చెరు బిఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేశారు. జిహెచ్ఎంసి డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది ఆ బ్యానర్లు, పోస్టర్లను తొలగించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ సభ గ్రాండ్ సక్సెస్ కాబోతొందని, దీంతో కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుందని, అందుకే ఫ్లెక్సీలను ప్రభుత్వం తొలగిస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పార్టీ యువ నాయకుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఫ్లెక్సీలతో తొలగింపును ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో కొనసాగించే కార్యక్రమాలను అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు.

ఈ చర్యలు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలపై ప్రజల ఉత్సాహాన్ని ఏమాత్రం తగ్గించలేవని, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తొంట కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.



## గొట్టిపర్తి శ్రీకాంత్ కు ఘన సన్మానం

సూర్యాపేట,విశాలభారతి:

టిఎంఓఎ రాష్ట్ర కమిటీ కోశాధికారిగా జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ సాయి వాసవి మీసేవ కేంద్రం నిర్వాహకులు గొట్టిపర్తి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొట్టిపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వివిధ హోదాలో మీసేవ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని అన్నారు. మీసేవ ఆపరేటర్లకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు పిట్టల సతీష్, సట్ల నరేష్, జంపాల అంజి, గోనె సాగర్, కృష్ణ, నాని, హరీష్, నాగయ్య, సురేష్, సత్యనారాయణ, వంశి, జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగ బంద్ విజయవంతం

బాల్కొండ,విశాలభారతి;

పహల్గాం ఉగ్రదాడి ఘటనకు నిరసనగ నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం భీమ్‌గల్ బంద్ కు పిలుపునిచ్చారు.ఈ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారు. ఉదయం నుండి వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ... ఈ దాడిని వారు త్రీవంగా ఖండించారు.ఈ కాల్పుల హిందువులే లక్ష్యంగా చేసారని అన్నారు.హిందువులందరు ఏకం అవ్వాలని ఇది ఒక హెచ్చరిక అని తెలిపారు.ఉగ్రవాదల దాడిపై ప్రపంచ దేశాలు భారతదేశానికి మద్ధతు ఇవ్వడం గర్వించదగిన విషయం అన్నారు.బంద్ కు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

- నేడు జరిగే బిఆర్ఎస్ సభలో కెసిఆర్ మాట్లాడాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ కనకం కుమారస్వామి

విశాలభారతి, ఎల్కతుర్తి:



ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ కనకం కుమారస్వామి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉద్యమం సమయంలో ఎన్నో కేసులై జైలల్లో వున్నా వారికి తెలంగాణ రాష్ట్రము సాధించుకోని 11 సంవత్సరాలు గడిచిన ఉద్యమకారులకు 250 చదరపు అడుగుల ఇంటి స్థలం కేటాహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జరిగే బిఆర్ఎస్ సభలోతెలంగాణ ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం కొంచమన్న కనకరిస్తుందని చిన్న ఆశ. సభలో కెసిఆర్ మాట్లాడకపోతే మళ్ళీ ఎలక్షన్స్ లో మళ్ళీ బొంద పెడ్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ మేనిపెస్టోలా పెట్టిన విదంగా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలొ వివిధ మండలాల అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, మోటం సంపత్, అయిలేని సంజీవ రెడ్డి, భూమా సదానందం ఉద్యమ కారులు పుట్ట ప్రతాప్,వజ్రమ్మ, సత్తమ్మ, రమేష్, మద్రిశ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, మేకల రాజయ్య,పల్లె సమ్మక్క, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి

సూర్యాపేట,విశాలభారతి:

కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్ర మండలి ఆధ్వర్యంలో నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ప్రధాన కార్యదర్శి భయ్యా మల్లికార్జున్ మాట్లాడుతూ కాశ్మీర్లో టూరిస్టులపై దాడి అమానుష చర్య అని అన్నారు. భారతావనిలో ఇంకెప్పుడు ఇలాంటి ఘోర నార మేధం పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ,ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే చరిత్ర తగిన గుణపాఠం చెప్తుందని, దోషులు ఏ స్థాయిలోని వారైనా మట్టి కరవక తప్పదని హెచ్చరించారు. వారి ఆత్మలు శాంతించేలా యావత్ భారత ప్రజలు హర్షించేలా ఉగ్ర మూకల్ని వెంటాడి హతమార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శులు తన్నీరు యాదగిరి, సట్టు వెంకన్న, వీర్లపాటి వెంకన్న, తల్లాడ రామచంద్రయ్య చారి, భాష, లక్ష్మమ్మ,హుస్సేని, సాంబశివుడు, శ్రీనివాస్, వీరబోయిన భగవాన్ యాదవ్, ధ్రువకాంత్, రవీంద్ర నాయక్, కురువ నాయక్,గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పాలన వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది

- మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలి
- కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం
- కాంగ్రెస్ వట్టి మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదు
- గులాబీ రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలి రావాలి
- వాలంటీర్లు క్రమశిక్షణతో ట్రాఫిక్ కాకుండా చూడాలి
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.

విశాలభారతి, ఎల్కతుర్తి:

బిఆర్ఎస్ పాలన వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి కౌశిక్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బిఆర్ఎస్. బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ రైతుల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టింది కెసిఆర్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇచ్చింది కెసిఆర్ కల్యాణ లక్ష్మి పథకం ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయి. కొత్త పథకాలు దేవుడు ఎరుగు ఉన్న పథకాలనే అమలు చేయలేకపోతున్న అసమర్థుల ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టింది 100 రోజుల్లో పథకాలు అన్ని అమలు చేస్తామని దొంగ హామీలు ఇచ్చి 15 నెలలు గడిచినా కూడా అమలు చేయకుండా మొద్దు నిద్ర పోతుందని ధ్వజమెత్తారు. కొన్ని పథకాలు అరకొర అమలు చేసి చేతులు దులుపుకుందని అన్నారు కాంగ్రెస్ మాటల ప్రభుత్వంగా మారింది చేతల ప్రభుత్వం కాదు ఈ గులాబీ పండుగకు రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలిరావాలని కోరారు. లక్షలాదిమంది రాబోతున్న ఈ సభకు అన్ని వసతులు ఏర్పాటు చేశాము ఆరు నూరైనా నూరు ఆరైనా మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, యేల్తూరి స్వామి, తంగేడ నగేష్,తంగెడ శాలిని, శ్రీపతి రమాదేవి,కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గోడిశాల వినయ్ గౌడ్, జూపాక జడ్సన్, సాతూరి శంకర్,మదార్, గోడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య,సాతూరి చంద్రమౌళి, కుర్ర సాంబమూర్తి గౌడ్, వేముల సమ్మయ్య, ప్రేమ్ సాగర్ రావు,వేముల శ్రీనివాస్, కోరే రాజ్ కుమార్,దేవేందర్ రావు, ప్రహల్లాద రావు, బాబురావు,డుకిరే రాజేశ్వర్ రావు,శివాజీ, సతీష్, బోయినపల్లి రాజేశ్వరరావు, తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, రాజేశ్వరరావు, ఎంకె యాదవ్, బోల్ల శీను, అంబాల రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్,ఉట్కూరి కార్తీక్, పాటి భగవాన్ గౌడ్, నవీన్ రావు, వంగ సతీష్, కిరణ్ గౌడ్, కొంగ ప్రవీణ్, డెంగు రమేష్,బొంకురి కార్తీక్, నవీన్ సందెల నరేష్,అనిల్, మురళి, మహిళ నాయకులు మునిగడప లావణ్య, బొంకురి రజిత,తంగెడ అనిత,మేరీ, కృష్ణవేణి, భాగ్య, రమ, తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
27.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గరిడేపల్లి, విశాలభారతి:**

మండల కేంద్రంలోని నవచైతన్య ఉన్నత పాఠశాలలో 2005 06 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.అప్పటి ఉపాధ్యాయులు కోనుగంటి వీరారెడ్డి,దేవుల పల్లి వెంకట చారి ని ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు.చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో,ప్రైవేటు రంగాల్లో,రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు.విద్యార్థిని,విద్యార్థులు ఒకచోట చేరిన ఆనాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంతో ఉత్సాహంగా గడిపారు.సహపంక్తి భోజనాలు చేసి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెవుల వీరబాబు, బోలిశెట్టి వీరబాబు,పోలిశెట్టి వినయ్,మహమ్మద్ రహీంపాషా,శాసనలా రవీందర్,పష్య ప్రవీణ్ రెడ్డి, కీసరి నరేష్, కుసుమ రాజశేఖర్ రెడ్డి,రావుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని ఇటీవలే నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేనా రెడ్డి, డైరెక్టర్లు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తమ నియమకానికి కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి, రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు వ్యవసాయ మార్కెట్ లో గత కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న పలు అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు కృషి చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేసి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్,ఎక్స్ ఆఫీషియో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి,డైరెక్టర్ లు ఢిల్లీ చంద్రకళ,పబ్బు శ్రీకాంత్ గౌడ్,సప్పిడి సంజీవ రెడ్డి,కాటేపెల్లి నవీన్ గౌడ్,సుర్వి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# చలో వరంగల్ కోసం గులాబీ కార్లు సిద్ధం..

- ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ యువనేత సాయి చరణ్ గౌడ్
- జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు

**పటాన్ చెరు,విశాలభారతి**



బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం 'చలో వరంగల్' కార్యక్రమంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్ కుమారుడు, బీఆర్ఎస్ యువనేత సాయి చరణ్ గౌడ్ గులాబీ కార్లు ఏర్పాటు. అందరికి నచ్చే విధంగా, అందరూ మెచ్చుకొనే విధంగా గులాబీ కార్లను సుందరంగా తీర్చిదిద్దారు. పటాన్ చెరు నియోజకవర్గం నుండి చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి రావడానికి గులాబీ కార్లను హరీష్ రావు బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి చరణ్ గౌడ్ ను మాజీ మంత్రి హరీష్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమి రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ చిన్న, తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, యువ నాయకులు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- హోల్సేల్ వ్యాపారుల అధ్వర్యంలో నిరసన

**పటాన్ చెరు,విశాలభారతి**

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పటాన్ చెరు మార్కెట్ యార్డ్ హోల్ సేల్ వ్యాపారులు డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడికి నిరసనగా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో హోల్సేల్ వ్యాపారుల కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి, కోశాధికారి డప్పు యాదయ్య, సభ్యులు బి. గోపాల్, టప్ప ప్రభాకర్, సిహెచ్.సంతోష్, షేక్ యూసఫ్, ఎర్రోళ్ల గోపాల్, శశికాంత్ రెడ్డి, జాఫర్ ఖాన్, సురేష్, రాఘవరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

**కొడకండ్ల, విశాలభారతి:**



మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాల సందర్భంగా గర్భిణీలకు పండ్లు స్వీట్లు చీరలు మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కుందూరు మధుసూదన్ రెడ్డి కుమార్తె స్వర్ణ దామోదర్ రెడ్డి దాతగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సత్యవతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ నేతి సోమయ్య, స్పెషల్ ఆఫీసర్ రవీందర్, ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# కలహాలొద్దు.. కలిసి ముందుకు వెళ్దాం..

- ఐక్యమత్యంతోనే అందరికీ సమన్యాయం
- జీవో ఏంఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్దాం
- ఫైవ్ మెన్ కమిటీ మత్స్యకారులందరికి న్యాయం చేస్తుందని విశ్వాసం
- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వేం నరేందర్ రెడ్డితో సమావేశం





**పటాన్ చెరు,విశాలభారతి**

మత్స్యకారులు సభ్యత్వాల విషయంలో కలహాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు పోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలు బీసీ డి నుంచి బీసీ ఎ మరియు రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక పరమైన విషయాలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, వివిధ ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి నీలం మధు కలిశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నట్టు నీలం మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు సభ్యత్వ నమోదులో పలు సామాజిక వర్గాల మధ్య ఎదురవుతున్న ఇబ్బందులపై స్పందించారు. కలహాలు లేకుండా కలిసి ముందుకు సాగితేనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో మత్స్య సంపద పెరుగుదలకు లోటు లేదని ప్రతి ఒక్కరు భేషజాలకు పోకుండా సమస్యను పరిష్కరించుకుందామన్నారు. జీవో ఏంఎస్ 98/1964 ప్రకారం ముందుకు వెళ్తే సమస్య పరిష్కారానికి మార్గం సులువుతుందని అభిప్రాయపడ్డారు. మత్స్యకారుల సభ్యత్వంలో ఎదురవుతున్న ఇబ్బందుల వలన హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఫైవ్ మెన్ కమిటీ ముందు ప్రతి ఒక్కరు బేధాభిప్రాయాలు లేకుండా తమ వాదనను వినిపించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులందరికీ న్యాయం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. త్వరలో మత్స్యకార సామాజిక వర్గాలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మన దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఐక్యమత్యంతో ముందుకు సాగుతేనే రాజకీయ, ఆర్థిక అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి నారాయణ, చొప్పరి శంకర్, డిఎల్ పాండు, నీలకంఠం, ప్రభాకర్, గుండ్లపల్లి శ్రీనివాస్, బలరామ్, రమేష్, మద్దెల సంతోష్, గొడుగు శ్రీను, సురేందర్, లక్ష్మణ్, యాదగిరి, శివ, సుంకరబోయిన మహేష్, సతీష్, అశోక్, మాణిక్యరావ్, నారబోయిన శ్రీనివాస్, రాములు, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**



సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న '' మాదాపూర్ ట్రోప్స్ బార్''కు, నాకు ఎటువంటి సంబంధం లేదు' అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మాదాపూర్ ట్రోప్స్ బార్ లో మద్యం కల్తీ అంటూ.. వెలుబడుతున్న కథనాలపై స్పందించిన జక్కిడి శివ చరణ్ రెడ్డి.. కొందరు బీఆర్ఎస్ నాయకులు, ఇతర నాయకులు కావాలనే నాపై రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. గత ఏడాది 2024 లోనే ఆ బార్ లో నాకు ఉన్న 5 శాతం షేర్లను అమ్ముకున్నానని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి నాకు ఆ బార్ కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ బార్ కు నాకు సంబంధం ఉన్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే వారిపై చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు ఉంటాయని శివచరణ్రెడ్డి హెచ్చరించారు.

# ఛలో వరంగల్ సభను విజయవంతం చేయండి

- నందివనపర్తి మాజీ ఉప సర్పంచ్ ముడేడ్ల గోవర్ధన్ రెడ్డి పిలుపు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



నేడు వరంగల్ లో జరిగే తెలంగాణ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు , పార్టీ కార్యకర్తలకు నందివనపర్తి మాజీ ఉప సర్పంచ్ ముడేడ్ల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టి కాలం గడుపుతుందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని పాలించే హక్కు ఒక్క కేసీఆర్ కే ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెలకు నల్ల నీరు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసిఆర్కే దక్కిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. సంవత్సరం కాలం గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందన్నారు.

# పర్యాటకులపై దాడి అమానుష చర్య

- టెర్రరిస్టుల నిర్మూలన కు కేంద్రం చర్యలు తీసుకోవాలి.
- జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.
- జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

**సూర్యాపేట, విశాలభారతి:**



జమ్మూ కాశ్మీర్ పహాల్గ లో పర్యాటకులపై టెర్రరిస్టుల చేసిన దాడి అమానూష చర్య అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అతి దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించిన పంతంగి వీరస్వామి గౌడ్ టెర్రరిస్టుల దాడులను యావత్ ప్రజానీకం ప్రజాస్వామిక వాదులందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలని కోరినారు . ఉగ్రవాదులు తమ ఉనికి కోసం ఇలాంటి హింసత్మక దాడులు చేయడం సమంజసం కాదని ఇలాంటి దృశ్చర్యలు చేయడం సరికాదన్నారు. టెర్రరిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కేంద్రాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టేటికిరణ్, సారగండ్ల కోటేష్, గిరీశం, మహేష్, పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

- వాహనాలు నడుపుతూ పోలీసు తనికిల్లో పట్టుబడుతున్న మైనర్స్.
- పిల్లలకు వాహనాలు ఇస్తే అజాగ్రత్తతో ప్రమాదాల బారిన పడతారు.
- తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తప్పవు.
- నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.

**సూర్యాపేట,విశాలభారతి:**



పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించిన సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అని జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్ శనివారం ఒక ప్రకటన లో కోరారు. మైనర్స్ కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై, వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. గత కొద్ది రోజులుగా మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడుతున్నారని, పట్టుబడ్డవారికి జరిమానాలు విధిస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారని, పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడతారని, అలాగే ఇతరులకు ప్రమాదాన్ని కలగజేస్తారు కావున పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని ఎస్పీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రత చర్యలు ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. యువత అడ్డగోలుగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దుఃఖం పెట్టవద్దని కోరారు. పోలీసు జరిమానాలు విధించడం భద్రత చర్యల్లో భాగమని, మార్పుకోసమని తెలిపినారు. వాహనదారులు నిభంధనలు ఉల్లంఘించి ఒక సారి జరిమానా కు గురైతే మళ్ళీ అలాంటి తప్పులు చేయవద్దని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
27.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**
కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌రోజా దంపతుల నూతన గృహప్రవేశానికి హాజరై దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,బ్లాక్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీ వర్ణ,పాలకుర్తి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాల్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

**తిరుమలగిరి, విశాలభారతి:**
వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కోరారు. శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలకు తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం వీరోచితంగా పోరాడి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణ సాధించిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగే పాక రవి, బుషి పాక ఉదయ్, పల్లీల రంజిత్ ,భూక్య విజయ్ కుమార్, పానుగంటి భాస్కర్ కందుకూరి రాకేష్ కడియం శ్రీకాంత్, కడియం రమేష్, బోండ్ల నవీన్, కడియం అనిల్ ,చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి చెరువు కాలువపై
# వంతెన నిర్మాణం చేపట్టాలి

- సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు

**మణుగూరు, విశాలభారతి:**
పోచంపల్లి చెరువు కాలువపై వంతెన నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. శనివారం పగిడేరు గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, పగిడేరు గ్రామపంచాయతీ పరిధి పగిడేరు నుండి విప్పల గుంపు వెళ్లే రహదారిలో పోచంపల్లి చెరువు కాలువకు గతంలో సప్తా నిర్మాణం చేసారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంజా రాజు,శాఖ కార్యదర్శి కుంజా నరసింహారావు,కుంజ రాజా,పర్షిక పాపారావు, కుంజా యుగంధర్,కుంజా ప్రసాద్ రావు,పూనెం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి**
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని రామచంద్రపురం కార్పొరేటర్ బూరగడ్డ పుష్ప నగేష్ అన్నారు. బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో శనివారం ఉదయం 06:00 గంటలకు మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ కమీషనర్ సురేష్, ఎఎంఒహెచ్ విజయ్ మోహన్, ఎస్ఎస్ పవన్, జిహెచ్ఎంసి శానిటేషన్, జలమండలి విభాగ అధికారులు, సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య గురించి చర్చించి, సిల్ట్ వాహనంతో మ్యాన్ హోల్ శుభ్రం చేయించారు. కాలనీలో ప్రతి ఇంటి దగ్గర చెత్తను, డిస్మెంటల్ వేస్ట్ తో రోడ్లు అన్ని ఇరుకుగా మారుతున్నాయని కాలనీ అధ్యక్షులు వీర్శెట్టి, సభ్యులు కార్పొరేట్ దృష్టిని తీసుకొచ్చారు. రోడ్లపై చెత్త, డిస్మెంటల్ వేస్ట్ వేసినని ఫైన్ వేసి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ చెప్పారు. పలు ప్రాంతాలలో సీసీ రోడ్లు కావాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు అవసరమని కోరగా త్వరలోనే నూతన ప్రతిపాదన తయారు చేయించి, సమస్య పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అలాగే పార్కులో బోర్ వెల్ సక్రమంగా పని తెలుసుకున్న కార్పొరేటర్ వెంటనే అర్బన్ బయోడైవర్సిటీ అధికారులతో మాట్లాడి నూతన బోర్ వెల్ త్వరలో వెయ్యాలని సూచించారు. కార్యక్రమంలో రాజ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, బ్రహ్మరాజు, చెన్నప్ప, చంద్రమౌళి, శంకర్, మురళి మనోహర్, నాగారాజు, రవి వర్మ పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

- పారదర్శకత, జవాబుదరితనమే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు,విశాలభారతి**





రైతులకు సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రాపురంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్ పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్నారు. పటాన్ చెరు అంబేద్కర్ ఫంక్షన్ హాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి, నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ..భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని, పారదర్శకత జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 జనవరి లో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరాలన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చరాని, భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. భూభారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు, నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామ, పౌతి వంటి అంశాలను కలెక్టర్ వివరించారు. ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంతకు ముందు ఉన్న చట్టంలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, పటాన్ చెరు, అమీన్ పూర్, రామచంద్రాపురం మండలాల తహశీల్దార్లు రంగారావు, సంగ్రం రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ ను అందుకున్న రాపాక శ్రీశైలం

**దేవరుప్పుల, విశాలభారతి:**
సింగరాజుపల్లి గ్రామానికీ చెందిన రాపాక శ్రీశైలం కొన్ని సంవత్సరాలు వివిధ రకాల సామాజిక సేవ కార్యక్రమాలు ఒకప్పటి అనియత విద్యాకేంద్రంలో ఉపాధ్యయుడిగా కొన్ని సంవత్సరాలు సేవలందించారు. (ఏఎస్పి) అనే (ఎన్జిఒ)లో మహిళా సాధికారత దిశగా దేవరుప్పుల, చేర్యాల, స్టేషన్ఘనపూర్ మండలాల్లో మండల బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వహించి మహిళా ఆర్థిక అభివృద్ధికీ తోడ్పాటు అందించారు. తెలంగాణ ఉద్యమసమయంలో ప్రముఖ ఉద్యమకరుడిగా గుర్తింపు పొందినారు. ఎంఆర్ పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దళితులపై దాడులు దౌర్జన్యాలు ఖండించి ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ ఆక్ట్ ను వాడుకొని కొద్ది మంది నాయకులను కుడా జైలుకు పంపినారు. మహనీయుల ఆలోచన విధానంలో కులాంతర వివాహం చేసుకుని ఆదర్శంగా ఉన్నారు. తను చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఈ ఎన్ఎస్ సి యూనివర్సిటీ (ఎన్ఎటిఎ హైదరబాద్ లో డా"ఆనంద్,డా" ప్రసాద్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ అవార్డ్ మరిన్నీ సేవ కార్యక్రమాలు చేయటానికి సంతోషాన్ని ఇచ్చిందని యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## టిఆర్ఎస్ రజతోత్సవ సభలు విజయవంతం చేయాలి

**నూతనకల్, విశాలభారతి:**
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 27 వ తారీఖున వరంగల్ ఎల్కతుర్తిలో జరుగుతున్న కెసిఆర్ రజతోత్సవ సభకు ఎర్రపహాడ్ గ్రామం నుండి అత్యధికంగా బయలుదేరాలని మండల నాయకులు గడుదుల లింగరాజు యాదవ్ అన్నారు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రపహాడ్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించరు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య వర్డ్ నెంబర్స్ శీలం నారాయణ కొమ్మన బోయిన అనిల్ గౌడిచెర్ల లింగయ్య కృష్ణమాచారి కృష్ణ నారాయణ మోజేషు వెంకన్న నాగరాజు అశోక్ అంజయ్య హరీష్ శ్రీను ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెనుకబడిన కులాలకు ఇండ్ల
# ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాలి

**శాలిగౌరారం, విశాలభారతి:**
ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ కులాలలో వెనుకబడిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్, శాలిగౌరారం మండల కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్, మాదారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి పరశురాములు శాలిగౌరారం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మికి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఎస్సి సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి అట్టడుగు స్థితిలో అధికంగా ఉన్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంటిని నిర్మాణం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారిని ఎంపిక చేయాలన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

- గిర్కటి నిరంజన్ గౌడ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

**చౌటుప్పల్, విశాలభారతి:**
వరంగల్లో జరగబోయే భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని చౌటుప్పలమండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అణిచివేత వేయబడుతున్న మన తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు 27 ఏప్రిల్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలు నడిపించి కేంద్ర ప్రభుత్వాన్ని మెడలువంచి 2014లో ప్రత్యేక తెలంగాణ కెసిఆర్ సారధ్యంలో సాధించుకున్నాం ఏర్పడిన తెలంగాణని



బంగారు తెలంగాణ కావాలని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ తెలంగాణని అన్ని రంగాలలో దేశంలోనే అగ్ర బాగానా నిలిపినఘనత కేసిఆర్ ది కానీ నేడు ఆచరణ కానీ హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు 15 నెలలు అయినా కూడా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో విఫలం చేస్తూ అధికారం అంటే అవినీతి అనే చందంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో దివాలా తీస్తుంది కావున ప్రజలందరినీ మేల్కొని మళ్లీ సారె రావాలి కేసీఆర్ కావాలి అంటూ గ్రామ గ్రామాన రేపు ఉదయం 9 గంటలకు పార్టీ జెండాలను ఎగుర వేసి బస్సులలో ప్రజలు ఉవ్వెత్తున బయలుదేరి వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవసభ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, దేవాలయ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, తోర్పునూరి మల్లేష్ గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దింటి చంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## అనుష్కపై క్రేజీ రూమర్స్



అనుష్కశెట్టి.. తెలుగులో హీరోయిన్ ఓరియెంటెడ్ స్క్రిప్ట్లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. `అరుంధతి` మూవీతో బాక్సాఫీస్ వద్ద హీరోయిన్‌గా తన సత్తా ఏంటో నిరూపించి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. అనుష్క ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరో రేంజ్ వసూళ్లని రాబట్టి అనుష్కని స్టార్ హీరోయిన్‌గా నిలబెట్టింది. ఇక ఈ మూవీ తరువాత అనుష్క నటించిన `బాహుబలి` అందులో తను చేసిన దేవసేన క్యారెక్టర్ ఏ స్థాయిలో ఆమెకు పాపులారిటీని తెచ్చిపెట్టిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ మూవీ తరువాత అనుష్కకు బాలీవుడ్ నుంచి భారీ ఆఫర్లు వచ్చాయి. కానీ తను ఏ సినిమాని అంగీకరించలేదు. `నిశ్శబ్దం` తరువాత కొంత విరామం తీసుకున్న అనుష్క ఆ తరువాత నవీన్ పొలిశెట్టితో `మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి` మూవీఆతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. యువీ వారు నిర్మించిన ఈ సినిమా ఫరవాలేదు అనిపించింది. దీని తరువాత మళ్లీ గ్యాప్ తీసుకున్న అనుష్క త్వరలో క్రిష్ జగర్లమూడి తెరకెక్కిస్తున్న `ఘాటీ`తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పాన్ ఇండియా మూవీగా అత్యంత భారీ స్థాయిలో క్రిష్ తెరకెక్కిస్తున్నారు. ఫహద్ ఫాజిల్ కీలక పాత్రలో నటిస్తున్న ఈమూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మూవీ తరువాత మలయాళంలో రెజిన్ థామస్ రూపొందిస్తున్న `కథనార్ - ద వైల్డ్ సోర్సెరర్`లో నటిస్తోంది. భారీ బడ్జెట్‌తో ఈ మూవీని శ్రీగోకులం మూవీస్ నిర్మిస్తోంది. ప్రభుదేవా, వినీత్ కీలక పాత్రలలో నటిస్తున్న ఈ మూవీలో హీరోగా జయసూర్య నటిస్తున్నాడు. ఈ మూవీ తప్ప అనుష్క మరో సినిమా అంగీకరించలేదు. కానీ ఆమె ఏడు ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఓ వింత ప్రచారం తాజాగా జరుగుతోంది. సైజ్ జీరో` కారణంగా బరువు పెరిగిన అనుష్క ఆ తరువాత నుంచి బరువుకు సంబంధించిన సమస్యల్ని ఎదుర్కొంటోంది. ఆ మధ్య ఓ ఫ్యామిలీ ఫంక్షన్‌లోనూ అనుష్క బొద్దుగా కనిపించడంతో అంతా అవాక్కయిన విషయం తెలిసిందే. శారిక సమస్యలతో బాధపడుతున్న అనుష్క ఆ కారణంగానే సినిమాలు అంగీకరించడం లేదని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కానీ కొంత మంది మాత్రం అనుష్క ఏడు ప్రాజెక్ట్‌లు అంగీకరించిందని ప్రచారం చేస్తూ కామెడీ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్‌గా మారింది..

## రకుల్ శుభవార్త!



రకుల్ ప్రీత్ సింగ్ సౌత్ లో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగాక, హిందీ చిత్రసీమకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. అప్పుడప్పుడు సౌత్ ప్రాజెక్టుల కోసం ఇక్కడికి వస్తోంది. అయితే ఇటీవలి కాలంలో రకుల్ కెరీర్ ఆశించినంతగా వెలగలేదు. సౌత్, నార్త్ రెండు చోట్లా ఖాళీ అయింది. ఇటీవలే విడుదలైన చిన్న సినిమా `మేరే హస్బెండ్ కి బివి` థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఆడకపోవడం రకుల్‌ను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే ఇప్పుడు ఈ పంజాబీ బ్యూటీ ఒక మంచి వార్త చెప్పింది. తన సినిమా మేరే హజ్బెండ్ కి బివి ఓటీటీలో గొప్ప ఆదరణ పొంది నంబర్ వన్ గా ట్రెండింగ్ అవుతోందని తెలిపింది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ సినిమాని జనం చక్కగా ఆదరిరిస్తున్నారు. అయితే ఈ శుభవార్తను చెప్పేందుకు రకుల్ ఆగలేకపోయింది. `వీక్ 2 అండ్ గోయింగ్ స్ట్రాంగ్` అని ఈ వార్తకు క్యాప్షన్ ఇచ్చింది. మొత్తానికి థియేటర్లలో అంతగా చూడని సినిమాని ఓటీటీలో వీక్షించేందుకు ఆడియెన్ ఆసక్తిని కనబరిచారు. అయితే రకుల్ మంచి వార్త చెప్పింది కానీ, తన గురించి జీవితంలో గుడ్ న్యూస్ చెబుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. కానీ రకుల్ ప్రీత్ ఇంకా ఎలాంటి శుభవార్తను అందించలేదు. ప్రస్తుతానికి రకుల్ ప్రెగ్నెన్సీ వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమే. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. రకుల్ అంతగా జనాలకు ఆసక్తి లేని రెండు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో ఇండియన్ 3 ఎప్పుడొస్తుందో తెలీదు. దేదే ప్యార్ దే సీక్వెల్ లోను రకుల్ నటిస్తుందని ప్రచారం ఉంది. కానీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## సుజిత్ సినిమా వచ్చేది అప్పుడే!



టాలీవుడ్ లో వరుస విజయాలతో దూసుకెళ్తున్నాడు నేచురల్ స్టార్ నాని. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న నాని మినిమం గ్యారెంటీ హీరో అయిపోయాడు. నాని నుంచి సినిమా వస్తుందంటే అందులో కంటెంట్ ఉంటుందని ఆడడియన్స్ నమ్మే రేంజ్ కి అతను వచ్చేశాడు. అందుకే నానితో సినిమాలు చేయడానికి నిర్మాతలు కూడా వెనుకడుగు వేయడం లేదు. నాని కూడా సినిమా సినిమాకీ ఎక్కువ గ్యాప్ లేకుండా ఒక సినిమా రిలీజైన వెంటనే మరో సినిమాను మొదలుపెట్టి ఆ సినిమా షూటింగ్ ను పూర్తి చేసే పనిలో ఉంటాడు. ప్రస్తుతం నాని నటించిన హిట్3 సినిమా రిలీజ్ కు రెడీగా ఉంది. శైలేష్ దర్శకత్వంలో హిట్ ఫ్రాంచైజ్ లో వచ్చిన మూడో కేస్ గా ఈ సినిమా ను నాని తన సొంత బ్యానర్ లో నిర్మిస్తూ నటించాడు. మే 1న హిట్3 రిలీజ్ కానుంది. ఈ సినిమా రిలీజైన వెంటనే నాని, తన తర్వాతి సినిమా అయిన ది ప్యారడైజ్ షూటింగ్ లో పాల్గొననున్నాడు. అయితే హిట్3 టైమ్ లోనే నాని మరో సినిమాను కూడా ఓకే చేశాడు. అదే సుజిత్ డైరెక్టర్ గా చేయాల్సిన సినిమా. గతేడాదే ఈ సినిమా గురించి అఫీషియల్ గా అనౌన్స్‌మెంట్ కూడా ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ సినిమా మొదలైంది లేదు. దానికి కారణం సుజిత్ ఓజి సినిమాతో లాక్ అవడమే. ఒకానొక టైమ్ లో సుజిత్- నాని సినిమా ఆగిపోయిందని కూడా వార్తలొచ్చాయి. కానీ హిట్3 ప్రమోషన్స్ లో నాని సుజిత్ సినిమా విషయంలో క్లారిటీ ఇచ్చాడు. సుజిత్ తో తన సినిమా తప్పకుండా ఉంటుందని, కాకపోతే షూటింగ్ కాస్త లేట్ గా మొదలవుతుందని నాని అందరి అనుమానాలకు ఫుల్ స్టాప్ పెట్టాడు. సుజిత్ తో తాను చేయబోయే సినిమా 2027లో రిలీజ్ అవుతుందని కూడా నాని ఈ సందర్భంగా తెలిపాడు. ముందుగా ఈ సినిమాను డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లో దానయ్య నిర్మిస్తాడని అన్నారు. కానీ తర్వాత కొన్ని కారణాల వల్ల దానయ్య ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోగా ఆ ప్లేస్ లోకి వెంకట్ బొల్లినేని చేరాడు. గతంలో వెంకట్ బొల్లినేని నానితో శ్యామ్ సింగరాయ్ మూవీ చేయగా ఆ సినిమా మంచి హిట్ అయిన విషయం తెలిసిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.